# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 320 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శుక్రవారం 17 జులై 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## టీజీ-20 విజేతలతో సీఎం రేవంత్ భేటీ



### తెలంగాణకు మంచి పేరు తేవాలని సూచన..

హైదరాబాద్, జులై 16 (నమస్తే ఉదయం)

కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ క్రీడాకారులంతా భారతదేశ ప్రతిష్ఠను పెంచే స్థాయి ఆటగాళ్లుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీజీ-20 లీగ్ విజేత హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గెలుపొందిన ఆటగాళ్లను ముఖ్యమంత్రి అభినందిస్తూ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు రేవంత్ సూచించారు. ఈ సందర్భంగా సీఎం ..మిగతా 2లో

## ఆషాఢ బోనాల సందడి

### ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు



2లో..


## సైదాబాద్ స్కూల్‌లో ఇస్లాం బోధన

### రెండో తరగతి విద్యార్థికి మతపర హోం వర్క్

### టీచర్‌ను నిలదీత..పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు

### ఘటనపై మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, జులై 16 (నమస్తే ఉదయం)



హైదరాబాద్‌లోని సైదాబాద్ ప్రాంతంలోని సక్సెస్ స్కూల్‌లో మతపరమైన హోంవర్క్ ఇచ్చారనే ఆరోపణలు వివాదానికి దారితీశాయి. రెండో తరగతి చదువుతున్న ఓ విద్యార్థికి 'కల్మా', 'సూరహ్ ఫాతిహా' రాసి, పఠించాలని హోంవర్క్ ఇచ్చినట్లు విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ ఘటనపై తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన ..మిగతా 2లో

## గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం

# సస్యశ్యామలం

### నీటిని మళ్లించి జిల్లా రైతాంగాన్ని ఆదుకుంటాం


### ప్రాజెక్టులు పూర్తి చేయకుండానే కెసిఆర్ డబ్బులు వృధా... సీతారామ ప్రాజెక్ట్ పనులను పరిశీలించిన మంత్రులు

### ఖజనాపై భారం మోపారన్న డిప్యూటి సిఎం భట్టి



భద్రాద్రి కొత్తగూడెంజులై 16 (నమస్తే ఉదయం)

గోదావరిలో ప్రవహిస్తున్న జలాలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలనే సంకల్పంతోనే ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గోదావరి జలాలను మళ్లించడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాను పూర్తి స్థాయిలో సస్యశ్యామలం చేసి రైతాంగాన్ని ఆదుకుంటామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఇటీవల దేవాదుల ప్రాజెక్టును సందర్శించామని, నేడు సీతారామ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. తెలంగాణలో చివరి ప్రాజెక్టు అయిన సీతారామ ద్వారా గోదావరి నీటిని గరిష్టంగా సద్వినియోగం చేసుకుంటామని ప్రకటించారు. అశ్వాపురంలోని సీతమ్మ సాగర్, సీతారామ ప్రాజెక్టులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు సందర్శన అనంతరం గోదావరి తీరంలో మంత్రులు మీడియా సమావేశం ..మిగతా 2లో



## 9వ తరగతిలో మూడో భాషపై

# సుప్రీం అభ్యంతరం

### బోర్డు పరీక్షలకు పునాది వేసే

### మస్యంలో ఒత్తిడి తగదని వ్యాఖ్య

న్యూఢిల్లీజులై 16 (నమస్తే ఉదయం)

9వ తరగతి విద్యార్థులకు మూడో భాషను తప్పనిసరి చేయడంపై సుప్రీంకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు పరీక్షలకు పునాది వేసే ఈ దశలో కొత్త భాషను ప్రవేశపెట్టడం విద్యార్థులపై ..మిగతా 2లో



## ఇస్రోలో శాస్త్రవేత్తల

# మూకుమ్మడి రాజీనామాలు

### అప్రమత్తం అయిన అంతరిక్ష విభాగం

### రాజీనామా నిబంధనలు కఠినతరం చేస్తూ ఆదేశాలు

న్యూఢిల్లీజులై 16 (నమస్తే ఉదయం)

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రోలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న శాస్త్రవేత్తలు భారీ ఎత్తున రాజీనామాలు చేస్తున్నారు. వీటిని నియంత్రించేందుకు అంతరిక్ష విభాగం డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ కీలక నిర్ణయం తీసుకుంది. శాస్త్రవేత్తలకు రాజీనామాల నిబంధనలను కఠినతరం చేసింది. ఈ ఆదేశాలను అంతరిక్ష విభాగం గురువారం జారీ చేసింది. వాటిని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్, విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ లతోపాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న పలు కేంద్రాలకు కూడా పంపింది. భారత్ చేపట్టిన ప్రతిష్ఠాత్మక మానవ అంతరిక్ష యాత్ర కార్యక్రమం గగన్‌యాన్‌తోపాటు ఇతర 'ముఖ్యమైన మిషన్లు'కు అనుబంధంగా పని చేస్తున్న గ్రూప్- ఏ శాస్త్రవేత్తలు, ..మిగతా 2లో

## గోల్కొండలో బోనాల సందడి

### అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రులు

### కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ పూజలు

### వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షించిన మంత్రి సురేఖ



హైదరాబాద్,జులై16 (నమస్తే ఉదయం)

గోల్కొండ కోట జగదాంబిక అమ్మవారి బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ లోని లంగర్ హౌజ్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఉత్సవ వేదిక వద్దకు చేరుకున్న మంత్రిగారికి అర్చకులు మంత్రోచ్ఛారణలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. హైదరాబాద్ ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ అమ్మవారికి పట్టువస్త్రాలు ..మిగతా 2లో

## 18న సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు

### కేటీఆర్



హైదరాబాద్, జులై 16 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. రేవంత్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను సీఎం రేవంత్ మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని రేవంత్ సర్కార్ నెరవేర్చలేదన్నారు కేటీఆర్. దీనిలో భాగంగా ఈనెల 18వ తేదీన సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన ..మిగతా 2లో

## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

### ఎంపిలకు కొత్త మార్గదర్శకాలు జారీ

న్యూఢిల్లీజులై 16 (నమస్తే ఉదయం)

ఈ నెల 20 నుంచి ఆగస్టు 17 వరకు అత్యంత ప్రాధాన్యంతో జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాల ను జారీ చేస్తూ అధికారిక బులిటెన్ విడుదల చేసింది. ముఖ్యంగా సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ఈసారి ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ..మిగతా 2లో



# గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం సస్యశ్యామలం

**మొదటి పేజీ తరువాయి...**



నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గతంలో సీతారామ ప్రాజెక్ట్ స్థానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 'దుమ్ముగూడెం రాజీవ్ సాగర్', 'రుద్రంకోట ఇందిరా సాగర్' ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రణాళికలు రూపొందించారని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. అయితే, గత కేసీఆర్ ప్రభుత్వం రీ–డిజైనింగ్ పేరుతో తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టుల వ్యయాన్ని భారీగా పెంచిందని విమర్శించారు. రీ–డిజైనింగ్ నెపంతో ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని ఏకంగా రూ. 24,000 కోట్లకు పెంచేసి ఖజానాపై అదనపు భారం మోపారని దుయ్యబట్టారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టులపై ఇప్పటికే భారీగా నిధులు ఖర్చు చేశారని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ప్రజాధనం ఇప్పటికే అధిక మొత్తంలో వ్యయం కావడం వల్ల ఇప్పుడు ఈ ప్రాజెక్టులను నిలిపివేయడం సాధ్యం కాదని, అందుకే వీటిని ఎలాగైనా పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టులో పెండింగ్‌లో ఉన్న మిగిలిన పనులన్నింటినీ యుద్ధప్రతిపాదికన, అత్యంత త్వరితగతిన పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. గోదావరి జలాలను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు సీతారామ ప్రాజెక్టుపై సమీక్ష నిర్వహిస్తాం. గోదావరిపై చివరి ప్రాజెక్ట్ ఇది. దీనిపై ఆర్థిక భారం పడింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో దుర్మార్గంగా ఆలోచించి బడ్జెట్ పెంచి ప్రాజెక్టును రీడిజైన్ చేశారు. గోదావరిపై జరుగుతున్న అక్రమాలపై ఆనాడు శాసనసభలో, బయట కూడా గళం విప్పాం. పెద్ద ఎత్తున ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలని సీఎం రేవంత్ పట్టుదలతో ఉన్నారు. ఇప్పటివరకు ఎంతమేర పనులు పూర్తయ్యాయో చూసేందుకు ఈ పర్యటన చేపట్టాం. ప్రజా ప్రభుత్వంలో ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా ప్రాజెక్టును పూర్తిచేస్తాం అని భట్టి విక్రమార్క అన్నారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమిషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు. సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు వచ్చాయో చూశామని చెప్పారు. మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు. సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కోనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఉద్ఘాటించారు. రాష్ట్రపాలన మొత్తం ఈ జిల్లా నుంచే కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఆషాఢ బోనాల సందడి

### ప్రజలకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్‌జులై 16 (నమస్తే ఉదయం)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల మహోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. రాష్ట్ర సాంస్కృతిక వైభవానికి, ఆధ్యాత్మిక విశ్వాసానికి అద్దం పట్టే ఈ వేడుకల ప్రారంభం సందర్భంగా నగర ప్రజలకు, భక్తులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బోనాల పండుగ సామాజిక ఐక్యతకు ప్రతీక అని కొనియాడిన ఆయన.. భక్తుల నమ్మకాలకు, సంప్రదాయాలకు భంగం కలగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రూ.20 కోట్ల నిధులను కేటాయించిందని గుర్తుచేశారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని 'ఎక్స్' వేదికగా ఆకాంక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. త్సవాల నిర్వహణలో భాగంగా దేవాలయాల పరిసరాల్లో పారిశుద్ధ్యం, నిరంతర తాగునీటి సరఫరా, నిరంతరాయ విద్యుత్, వైద్య సేవలతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, కట్టుదిట్టమైన భద్రత, అగ్నిమాపక సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వేలాది ఆలయాల్లో భక్తుల రద్దీని తట్టుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎం ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారిక పర్యవేక్షణలో నేటి నుంచి ప్రారంభం కానున్న ఈ బోనాల జాతరను విజయవంతం చేసేందుకు సర్వం సిద్ధమైంది.

### 9వ తరగతిలో మూడో భాషపై

## సుప్రీం అభ్యంతరం

**మొదటి పేజీ తరువాయి...**

అదనపు ఒత్తిడిని పెంచుతుందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో 9వ తరగతిలో మూడో భాషను ప్రవేశపెట్టవద్దని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈ అమలు చేస్తున్న మూడు భాషల విధానాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కొత్త భాషను నేర్చుకోవడం మంచిదేనని, అయితే బోర్డు పరీక్షలకు సన్నద్ధమయ్యే సమయంలో విద్యార్థులపై అదనపు భారం వేయడం సమంజసం కాదని అభిప్రాయపడింది. కొత్త భాషను చిన్న తరగతుల నుంచే బోధిస్తే విద్యార్థులకు అలవాటు కావడానికి సమయం దొరుకుతుందని పేర్కొంది. ఇటీవల సీబీఎస్ఈ 9వ తరగతి నుంచి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో తల్లిదండ్రులు, పాఠశాలలు, విద్యార్థుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అమలుకు తగిన సమయం ఇవ్వలేదని, తగిన పాఠ్య పుస్తకాలు అందుబాటులో లేవని, అలాగే ఇతర సౌకర్యాలు కూడా పూర్తి స్థాయిలో లేవని విమర్శలు వచ్చాయి. కాగా, సుప్రీంకోర్టు ప్రస్తుతం ఈ విధానాన్ని పూర్తిగా నిలిపివేయలేదు. అయితే 9వ తరగతిలో మూడో భాషను తప్పనిసరి చేయడంపై కేంద్రం మరోసారి ఆలోచించాలని స్పష్టం చేసింది. ఈ అంశంపై తదుపరి విచారణలో కేంద్రం, సీబీఎస్ఈ తమ వైఖరిని వివరించనున్నాయి.ద




## ఆర్జీదారుల అల్లాటప్పా!

### కుండకు బట్ట కట్టారు... కానీ చుక్క నీరు లేదు!

### అధికారులు స్పందించి సమస్యను తీర్చాలని ప్రజల డిమాండ్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 16(నమస్తే ఉదయం)



ధరూర్ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు త్రాగునీటి తిప్పలు తప్పడం లేదు. కార్యాలయానికి వచ్చే ఆర్జీదారుల దాహం తీర్చడం కోసం ఒక త్రాగునీటి కుండను ఏర్పాటు చేసి, దానికి బట్ట కప్పి ఉంచారు. కానీ "ఉప్పర్ షేర్ వాణి... అందరు పరేషాని" అనే చందంగా, ఆ కుండపై తడిబట్ట ఉన్నప్పటికి లోపల మాత్రం చుక్క నీరు లేకపోవడం గమనార్హం. మండలంలోని వివిధ గ్రామాల నుండి నిత్యం వందలాది సంఖ్యలో ప్రజలు, రైతులు తమ రెవెన్యూ మరియు ఇతర సమస్యల పరిష్కారం కొరకు ఈ కార్యాలయానికి వస్తుంటారు. గంటల తరబడి వేచి ఉండే ఆర్జీదారులకు కనీసం త్రాగునీరు కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాహం వేస్తే బయటకు వెళ్లి నీళ్లు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



### గోల్కొండలో

## బోనాల సందడి

**మొదటి పేజీ తరువాయి...**


సమర్పించారు. బోనాల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనల నడుమ శివసత్తులతో కలిసి అమ్మవారికి తొలి బోనం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కళాకారుల కోరిక మేరకు మంత్రి సురేఖ ఈరగోల చేతిలో ధరించి, వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ రూపొందించిన ఆషాడ బోనాల ఉత్సవాల బుక్ లెట్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో కలిసి మంత్రి సురేఖ ఆవిష్కరించారు. జగదాంబిక ఆలయ కమిటీకి ప్రభుత్వం తరపున రూ. 11 లక్షల చెక్కును ఇరువురు మంత్రులు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎంపి మధుయాష్కి గౌడ్, తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సాంస్కృతిక శాఖ డైరక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తోందన్నారు. డప్పు చప్పుళ్ళు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలతో హైదరాబాద్ లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. గోల్కొండ జగదాంబిక అమ్మవారి బోనాల సమర్పణతో ఎల్ నినో ప్రభావం తగ్గి, భూతల్లి శాంతించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ప్రథమ ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద దేవాలయాతో పాటు, చిన్న చిన్న దేవాలయాలకు కూడా నిధులు కేటాయిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఆషాడ బోనాల ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సంతోషంగా అమ్మవార్లను దర్శించుకుని వెళ్ళేలా సకల ఏర్పాట్లను చేసినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

### ఇస్రోలో శాస్త్రవేత్తల

## మూకుమ్మడి రాజీనామాలు

**మొదటి పేజీ తరువాయి...**

సాంకేతిక సిబ్బంది నుంచి వచ్చే రాజీనామాలు, స్వచ్ఛంద పదవీ విరమణ అభ్యర్థనలు యథావిధిగా అంగీకరించ వద్దని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఉద్యోగుల రాజీనామాతో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టులపై తీవ్ర ప్రభావం చూపుతోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. శాస్త్రవేత్త, ఇంజనీర్ హోదా లేదా అంతకంటే తక్కువ స్థాయిలోని సాంకేతిక సిబ్బంది నుంచి స్వీకరించిన రాజీనామాలను తమకు పంపాలని సదరు కేంద్రాలకు అంతరిక్ష విభాగం స్పష్టం చేసింది. అదికూడా ఆయా కేంద్రాల్లోని డైరెక్టర్ల స్పష్టమైన సిఫార్సులతో పంపాలని కోరింది. అయితే గ్రూప్- ఏ స్థాయిలోని ఉద్యోగుల రాజీనామాలను ఆమోదించేందుకు ఈ కేంద్రాల డైరెక్టర్లకు గతంలో ఇచ్చిన ఆదేశాలను తాజాగా అంతరిక్ష విభాగం రద్దు చేసింది. ఇటీవల ఇస్రో నుంచి 100 మందికి పైగా సిబ్బంది రాజీనామా చేశారంటూ వార్తా కథనాలు వెలువడ్డాయి. అందులో బెంగళూరులోని యూఆర్ఎస్‌సి, తిరువనంతపురంలోని వీఎస్ఎస్‌సి నుంచి పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు రాజీనామాలు చేశారు. ఆ జాబితాలో ప్రముఖ శాస్త్రవేత్తలు కూడా ఉన్నారని తెలుస్తోంది. ఈ రాజీనామాలు చేసిన శాస్త్రవేత్తలు అంతా.. స్పేస్ స్టార్టప్‌లలో చేరుతున్నట్లు సమాచారం. 2020లో అంతరిక్ష రంగంలోకి ప్రవేశించేందుకు ప్రైవేట్ సంస్థలను కేంద్రం అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. 2023లో భారత అంతరిక్ష విధానాన్ని ప్రారంభించింది. నాటి నుంచి స్పేస్ స్టార్టప్‌లు దూసుకు వెళ్తున్నాయి. దేశంలో ప్రస్తుతం 400కు పైగా అంతరిక్ష స్టార్టప్‌లు ఉన్నాయి. అవి 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాయి. 2025లో వాటికి 150 మిలియన్ డాలర్లు సమకూరాయి. పిక్సెల్, ధ్రువ స్పేస్, స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ వంటి కంపెనీలు ఈ పోటీలో ముందున్నాయి.



## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**మొదటి పేజీ తరువాయి...**

ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. నూతన ఆదేశాల ప్రకారం.. సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యా÷–జడెట్లనూ అనుమతించరు. కేవలం సాంకేతిక ఆంక్షలకే పరిమితం కాకుండా పార్లమెంట్ ప్రాంగణంలో ప్రజాస్వామ్య యుతమైన గౌరవాన్ని కాపాడేందుకు మరికొన్ని కఠిన నిబంధనలనూ ఈ బులిటెన్‌లో చేర్చారు. పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, రాజకీయ నిరసనలు చేపట్టడంపై పూర్తి నిషేధం విధించారు. అలాగే సభా సమయాన్ని, వాతావరణాన్ని దెబ్బతీసేలా ప్లకార్డులు ప్రదర్శించడం, ఆయుధాలు తీసుకురావడం వంటి చర్యలను పూర్తిగా నిరాకరించారు. వీటితో పాటు పార్లమెంటు పరిధిలో ఎలాంటి మతపరమైన కార్యక్రమాలు లేదా పూజలు నిర్వహించకూడదని స్పష్టం చేస్తూ, సభా మర్యాదలను, శాంతిభద్రతలను కాపాడేందుకు ఎంపీలందరూ సహకరించాలని లోక్‌సభ సచివాలయం ఈ విస్తృతమైన మార్గదర్శకాల ద్వారా కోరింది.

## టీజీ-20 విజేతలతో సీఎం రేవంత్ భేటీ

**మొదటి పేజీ తరువాయి...**

రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక క్రీడా విధానాన్ని (స్పోర్ట్స్ పాలసీ) రూపొందించామని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలూ కల్పిస్తున్నామని అన్నారు. వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రేవంత్ తెలిపారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలకు హైదరాబాద్ వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే స్పష్టమైన లక్ష్యం, ఏకాగ్రత అవసరమని ఈ సందర్భంగా క్రీడాకారులకు రేవంత్ రెడ్డి సూచించారు. ఎంచుకున్న రంగంపై గౌరవం, ఆసక్తి ఉంటేనే ఉన్నత స్థాయికి చేరుకోగలమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు టీజీ–20 మంచి వేదికగా నిలుస్తోందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులందరికీ ఆయన మరోసారి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు.

## సైదాబాద్ స్కూల్‌లో ఇస్లాం బోధన

**మొదటి పేజీ తరువాయి...**

వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అనంతరం పాఠశాల యాజమాన్యం స్పందించి, సంబంధిత ఉపాధ్యాయురాలు షేక్ ఆయిషా పర్వీన్‌ను విధుల నుంచి తొలగించింది. అలాగే భవిష్యత్తులో సక్సెస్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంస్థల్లో ఆమెకు ఉద్యోగావకాశం కల్పించబోమని తెలిపింది. ఘటనపై విద్యార్థి కుటుంబ సభ్యులు సైదాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసుకు సంబంధించి న్యాయపరమైన అభిప్రాయం తీసుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇదే సమయంలో పాఠశాల వద్ద బీజేపీ నాయకులు నిరసన చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పిల్లలకు మతపరమైన అంశాలను నేర్చుకోవాలని చెప్పడంపై తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేయగా, 'మా స్కూల్‌లో చదవాలంటే ఇవి నేర్చుకోవాల్సిందే' అని సదరు టీచర్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై స్కూల్ యాజమాన్యం, సంబంధిత టీచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. కాగా, ఈ వివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. హిందూ విద్యార్థికి కల్మా, సూరా ఫాతిహా చదవాలని హోమ్‌వర్క్ ఇవ్వడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.బలవంతంగా హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారని మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం.. కల్మా చదవాలని విద్యార్థికి హుకుం జారీ చేయడం దుర్మార్గం అన్నారు. స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు దీనిపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 18న సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు

**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొన్నారు. అప్రకటిత కరెంట్ కోతతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. 11 జిల్లాల్లో రైతులు సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేశారని, బొగ్గు కొరతతో విద్యుత్‌కి అంతరాయ ఏర్పడిందన్నారు. ప్రతిపక్షంగా తాము ప్రభుత్వాన్ని నిద్ర లేపినా.. ఉలుకు లేదు.. పలుకు లేదని మండిపడ్డారు. థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు లేదని, విద్యుత్ ఉత్పత్తి లేక కోత విధిస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో సరిపడా విద్యుత్ సామర్థ్యం కలిగి ఉందని, 7180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు హరీష్. ఇది చేతకాని ప్రభుత్వమని, ప్రభుత్వం 3190 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యుత్ కోతలని మండిపడ్డారు. ప్రభుత్వం నడిపే వారికి కనీస అవగాహన, సోయి లేదన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు కనీసం సోయి లేదన్నారు. ఎనిమిది గంటల విద్యుత్ అనేది రైతులకు అందించడం లేదని హరీష్‌రావు ఆరోపించారు.

# శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున హిందూ మాల అన్నదాన సత్రం జాయింట్ సెక్రటరీగా మన్నే విష్ణు (శేఖర్)





**రాజేంద్రనగర్, జూలై 16(నమస్తే ఉదయం)**

శ్రీ శ్రీశైలంశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున హిందూ మాల అన్నదాన సత్రం జాయింట్ సెక్రటరీగా మన్నే విష్ణు (శేఖర్) నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీశైలం తెలంగాణ -- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యవర్గ సమావేశంలో జాయింట్ సెక్రటరీగా నియామకం అందుకున్నారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున హిందూ మాల అన్నదాన సత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ -- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యవర్గ సమావేశం హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఈ బాధ్యతను అప్పగించిన కమిటీ సభ్యులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. మన్నేవిష్ణు ( శేఖర్ ) ఈ పదవికి తగిన న్యాయం చేస్తూ, హిందూ మాల సేవా కార్యక్రమాల అభివృద్ధికి విశేష కృషి చేసి సంస్థకు మరింత మంచి పేరు తీసుకురావాలని శ్రీ భ్రమరాంబిక అమ్మవారు, శ్రీ మల్లికార్జున స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.



## కన్నుల పండుగగా శ్రీ జగన్నాథ రథయాత్ర

**పూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై16(నమస్తే ఉదయం)**

జగన్నాథుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు.నార్సింగి సర్కిల్ పరిధిలోని మైహోమ్ అవతార్ గేటెడ్ కమ్యూనిటీ హాల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు.శ్రీపూరి జగన్నాథ స్వామివారి రథయాత్ర మహోత్సవం,ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా అలంకరించిన రథంలో జగన్నాథ,బలరామ,సుభద్రాదేవి మూర్తులు,ముందు భాగంలో శ్రీప్రభుపాదుల విగ్రహాన్ని ఉంచి హారతి సమర్పించారు.కోలాటం,వివిధ దేవతామూర్తుల వేషధారణలు,కేరళ వాయిద్యాలు,కర్రబొమ్మలు, హరిదాసులు,డప్పు వాయిద్యాల నడుమ రథయాత్ర సాగింది.ఈ సందర్భంగా జగన్నాథ స్వామివారి రథయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ భక్తిశ్రద్ధలతో స్వామివారికి నమస్కరించి ఆశీస్సులు పొందారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని,వ్యవసాయం,పాడి పరిశ్రమతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ ఆనందంగా,సుభిక్షంగా జీవించాలని,నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు జగన్నాథ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నార్సింగ్ సర్కిల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,జగన్నాథ స్వామివారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్**

**రాజేంద్రనగర్,జులై16(నమస్తే ఉదయం)**

ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ చొరవ చూపడం జరుగుతుందని, అందరినీ కలుపుకొని పని చేయడం జరుగుతుందని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్ అన్నారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని,అలాంటి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వ్యాఖ్యానించారు.2026-27 సంవత్సరానికి గను పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.అనంతరం బిక్షంగౌడ్ మాట్లాడుతూ...హెల్త్ కార్డ్స్,పీఆర్సీ,పెండింగ్ బిల్స్ వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళ్తూ ఒక్కొక్క సమస్య పరిష్కారం దిశగా ముందుకు వెళున్నామని అన్నారు.త్వరలోనే హెల్త్ కార్డ్స్ ప్రతి ఒక్క ఉద్యోగికి అందుతాయని,వీలైనంత తొందరగా పీఆర్సీని కూడా ప్రభుత్వం ప్రకటించడానికి సంసిద్ధత వ్యక్తం చేసిందని అన్నారు.ఈ సమస్యల పట్ల ఉపాధ్యాయుడు ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు.అనంతరం రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి బిక్షంలో చేతుల మీదుగా సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీనునాయక్ అధ్యక్షత వహించగా పీఆర్టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణారెడ్డి,పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షులు కన్నయ్య గోవర్ధన్ యాదవ్,రాజేంద్రనగర్ మండల శాఖ అధ్యక్షులు సుదర్శన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్,గౌరవాధ్యక్షులు మాణిక్యం రెడ్డి,పీఆర్టీయూ శేరిలింగంపల్లి అధ్యక్షుడు హనుమంతు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,సుధాకర్,వహీద్,కిరణ్ కుమార్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు రోహిణి,అల్లవెల్లి,సత్యన్న,చిందం వెంకట్,రవీందర్ రెడ్డి,సీనియర్ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి, సురేష్,చంద్రశేఖర్,శ్రీధర్,ప్రకాష్ లింగం తదితరులు పాల్గొన్నారు.



పేకాట ఆడుతున్న వారిని అరెస్ట్ చేసిన అత్తాపూర్ పోలీసులు

## పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్ట్

**బుద్వేల్, జూలై 16 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ పాండురంగానగర్ హనుమాన్ దేవాలయం వెనుకా బాగంలో పేకాట ఆడుతున్న ఏడుగురు సభ్యులను అత్తాపూర్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం రాత్రి అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.17,740లు, ఐదు సెల్ఫోన్లు, రెండు పేకాట ముక్కల సెట్లను స్వాధీనం చేసుకున్నారు. పాండురంగానగర్ పరిసర బస్తీలు, కాలనీలకు చెందిన నరేశ్ నాయక్ (30), డి సునీల్ (29), వెంకటేశ్ రాథోడ్ (35), రాజు (26), ఆర్ గోపాల్ (50), రాంజీ (42), ఎ ప్రవీణ్ రెడ్డి (30) లను పేకాట ఆడుతుండగా గుర్తించి అరెస్ట్ చేశారు. అత్తాపూర్ ఇన్స్పెక్టర్ ఎ సీతయ్య పర్యవేక్షణ లో ఈ కేసు ను దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం**

**కాంగ్రెస్ కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు**

**అన్ని వర్గాలకు మొండి చేయి చూపిన కాంగ్రెస్**

**జూలై 18న సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు**

**ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నివాసంలో పార్టీ ముఖ్యులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమీక్షా సమావేశం**

**మహేశ్వరం,జులై16(నమస్తే ఉదయం)**




కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు పూర్తిగా నష్టపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌కు తప్పక గుణపాఠం చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిన మోసకారి ప్రభుత్వంగా కాంగ్రెస్ మారిందని,అందుకే సమాజంలోని ప్రతి వర్గం ఆ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆయన విమర్శించారు.పార్టీ నేతలతో పాటు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ప్రజాప్రతినిధులు,పార్టీ నేతలతో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.ఆడబిడ్డల నుంచి అన్నదాతల వరకు,విద్యార్థుల నుంచి నిరుద్యోగ యువత వరకు ఏ ఒక్కరికి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు.ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, అవినీతి,స్కామ్‌లు,అక్రమాలు,అరాచకాలనే పాలనగా మార్చుకున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు,అనుసరిస్తున్న విధానాలు,సాగిస్తున్న పాలన ప్రజా కంటకంగా మారాయని విమర్శించారు.స్వయంగా ముఖ్యమంత్రి చేయించుకున్న సర్వేలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన ప్రజా వ్యతిరేకత వ్యక్తమైందని కేటీఆర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ కాలం ముగిసిపోతుందనే విషయం స్పష్టమవుతున్న నేపథ్యంలోనే ముఖ్యమంత్రి అడ్డగోలుగా మాట్లాడుతూ తన అక్కసును వెళ్లగక్కుతున్నారని అన్నారు.రైతులు సాగునీటి కోసం అడుగుతుంటే,వారికి భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి "రక్తం పారిస్తా" అన్నట్లుగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ అన్నారు.ఒకవైపు రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో,కరువు అంచున ఉండగా, ముఖ్యమంత్రి చేస్తున్న వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలందరిలో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయని పేర్కొన్నారు.చివరకు రైతులు కూడా "మా రక్తాన్ని తీసుకోండి..కానీ మా పొలాలకు నీళ్లు ఇవ్వండి" అని డిమాండ్ చేసే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. యువత,నిరుద్యోగుల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం "యూత్ డిక్లరేషన్" పేరిట భారీ మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు.విద్యార్థులు,నిరుద్యోగ యువత ఎప్పటికప్పుడు ఆ మోసాన్ని ఎండగడుతున్నారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్లలోని హామీల అమలు వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ వరుసగా సభలు నిర్వహిస్తోందని తెలిపారు.వరంగల్ రైతు సభ అనంతరం,ఈ నెల 18న సరూర్‌నగర్ స్టేడియంలో యువత,విద్యార్థులతో భారీ యువజన సదస్సు నిర్వహించి కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు.యువజన సభకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించే అవకాశం ఉందని,అలాంటి ప్రయత్నాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సూచించారు.హైదరాబాద్‌తో పాటు పరిసర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కూడా భారీ సంఖ్యలో యువత స్వచ్ఛందంగా సభకు తరలివస్తారని పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్‌కు వివరించారు.యువజన సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.



## ప్రతి ఓటరు ఎస్ ఐ ఆర్ పత్రం సమర్పించాలి: ఎస్ వెంకటేష్

**రాజేంద్రనగర్, జూలై 16 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ లో బూతు నంబర్ 217,218 235,236,237 లలో గల ఓటర్ల ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్ఓ, బి ఎల్ ఏ లు పంపిణీ చేశారు. బిజెపి డివిజన్ నాయకులు సులిగే వెంకటేష్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కోసం హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేసి ఓటర్లకు సలహాలు సూచనలు చేశారు . అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి ఎల్ ఏ లు శివరాజ్ గౌడ్, మ్యాడం రాము, ప్రవీణ్, చంద్,బి ఎల్ ఓ లు చంద్రయ్య లతా, మాధురి ,వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




అత్తాపూర్ సర్కిల్ బారా ఇమామ్ దర్గ ప్రాంతంలో గురువారం షియా ముస్లీం లు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు, పెద్దలు రక్తం చిందించారు. ఇమామే హుస్సేన్ త్యాగాలను గుర్తు చేసుకుంటు వారు రక్తాన్ని చిందించారు. ఎం ఎం పహాడీ ప్రాంతంలో ఈ సందర్భంగా అత్తాపూర్ ఇన్స్పెక్టర్ ఎ సీతయ్య గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. బుద్వేల్, నమస్తే ఉదయం



ఫిక్స్ డిపాజిట్ పాస్ బుక్‌ను విడుదల చేసిన ఆలయ వర్కింగ్ కమిటీ

## ధ్వజస్తంభ ఏర్పాటుకు లక్ష 25 వేలు ఫిక్స్ డిపాజిట్

**చైతన్య విల్లాస్ శ్రీరామాలయ వర్కింగ్ కమిటీ**

**రాజేంద్రనగర్, జూలై 16 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విల్లాస్ కాలనీలో గలహనుమత్ సేవిత శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం ధ్వజస్తంభ ఏర్పాటు కోసం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా సేకరించిన విరాళాలు హైదర్ గూడ పోస్ట్ ఆఫీస్ లో లక్ష 25 వేల వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసింది. దీనికి సంబంధించిన ఫిక్స్ డిపాజిట్ పాస్ బుక్ ను ఆలయ వర్కింగ్ కమిటీ విడుదల చేసింది. ఈ సందర్భంగా వర్కింగ్ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... ఆలయంలో ధ్వజస్తంభ ఏర్పాటుకు సాధ్యమైనంత త్వరగా శ్రీకారం చుడుతామన్నారు.



ఆలయ ద్వితీయ వార్షికోత్సవ పోస్టర్ విడుదల చేస్తున్న వర్కింగ్ కమిటీ ప్రతినిధులు

## చైతన్య విల్లాస్ శ్రీరామాలయ ద్వితీయ వార్షికోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

**ఈనెల 14 నుండి 18 వరకు వార్షికోత్సవాలు**

**రాజేంద్రనగర్, జూలై 16 (నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ డివిజన్ పరిధిలోని లోని చైతన్య విల్లాస్ కాలనీలో గల హనుమత్ సేవిత శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవం ఈ నెల 14 నుండి 18వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్కింగ్ కమిటీ తెలిపింది. గురువారం వార్షికోత్సవ పోస్టర్ ను వర్కింగ్ కమిటీ ప్రతినిధులు విడుదల చేశారు. ఈనెల 14 నుండి 18వ తేదీ వరకు వార్షికోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# కొండాపురంలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ

## ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా చేసిన సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి







**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 16(నమస్తే ఉదయం)**

కేటిదొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో వాటర్ ట్యాంక్ ప్రధాన (మైన్) పైప్‌లైన్ పగిలిపోవడంతో తాత్కాలికంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పైప్‌లైన్ పగిలి నీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను గమనించిన గ్రామ సర్పంచ్ ఎస్. పవన్ కుమార్ రెడ్డి గారు తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు.గ్రామస్తులకు తాగునీటి ఇబ్బంది కలగకుండా ఉఒడేందుకు సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించి, ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ల ద్వారా గ్రామంలోని ప్రతి వీధికి, ప్రాంతానికి తాగునీటిని సరఫరా చేయించారు.త్వరలోనే పునరుద్ధరణ: ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పగిలిన ప్రధాన పైప్‌లైన్ మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించామని,త్వరితగతిన పనులు పూర్తి చేసి యథావిధిగా నల్లా ద్వారా తాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని తెలిపారు. పనులు పూర్తయ్యే వరకు గ్రామ ప్రజలందరూ సహకరించి, ఈ తాత్కాలిక ఇబ్బందిని అర్థం చేసుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్


**రాజేంద్రనగర్,జులై16(నమస్తే ఉదయం)**



ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ చొరవ చూపడం జరుగుతుందని,అందరినీ కలుపుకొని పని చేయడం జరుగుతుందని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్ అన్నారు.సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని,అలాంటి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వ్యాఖ్యానించారు.2026-27 సంవత్సరానికి గను పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.అనంతరం బిక్షంగౌడ్ మాట్లాడుతూ... హెల్త్ కార్డ్స్,పీఆర్సీ,పెండింగ్ బిల్స్ వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకువెళ్తూ ఒక్కొక్క సమస్య పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.త్వరలోనే హెల్త్ కార్డ్స్ ప్రతి ఒక్క ఉద్యోగికి అందుతాయని,వీలైనంత తొందరగా పీఆర్సీని కూడా ప్రభుత్వం ప్రకటించడానికి సంసిద్ధత వ్యక్తం చేసిందని అన్నారు.ఈ సమస్యల పట్ల ఉపాధ్యాయుడు ఆలోచించాల్సిన అవసరం లేదని తెలిపారు.అనంతరం రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి బిక్షంలో చేతుల మీదుగా సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీనునాయక్ అధ్యక్షత వహించగా పీఆర్టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొనగారి కృష్ణారెడ్డి,పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షులు కన్నయ్య గోవర్ధన్ యాదవ్,రాజేంద్రనగర్ మండల శాఖ అధ్యక్షులు సుదర్శన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస సాగర్,గౌరవాధ్యక్షులు మాణిక్యం రెడ్డి,పీఆర్టీయూ శేరిలింగంపల్లి అధ్యక్షుడు హనుమంతు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,సుధాకర్,వహీద్,కిరణ్ కుమార్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు రోహిణి,అల్లవెల్లి,సత్యన్న,చిందం వెంకట్,రవీందర్ రెడ్డి,సీనియర్ కార్యకర్తలు శ్రీనివాస్ రెడ్డి,సురేష్,చంద్రశేఖర్, శ్రీధర్,ప్రకాష్ లింగం తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో డీ లిమిటేషన్ రాజకీయాలు !

**మోడీ నేతృత్వంలోని ఎన్‌డిఎ సర్కార్ దృష్టి అంతా ఇప్పుడు డీలిమిటేషన్‌పై ఉంది. ఈనెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. దీంతో ఈసారి ఎలాగైనా గండం గట్టెక్కేందుకు అవసర మైన వ్యూహాలతో సిద్ధం అవుతోంది. ఆయా రాష్ట్రాల్లోని రాజకీయాలను తనకు అనుకూలంగా మార్చుకుని ముందుకు సాగబోతున్నట్లు తాజా పరిస్థితులు చెప్పకనే చెబుతున్నాయి. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరని ఈ సమావేశాలు బహుశా నిరూపించనున్నాయి.**




వర్షాకాల పార్లమెంట్ సమావేశాలకు ముందు దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ 131వ సవరణ బిల్లు మళ్లీ చర్చకు రావచ్చన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ బిల్లును ఆమోదించాలంటే లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఇటీవల మారుతున్న రాజకీయ సమీకరణాలు ఎన్డీఏ ప్రభుత్వానికి ఈ లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలను మరింత పెంచుతున్నాయనే చర్చ సాగుతోంది. గతంలో ఈ బిల్లుకు తగిన మద్దతు లభించక పోవడంతో అది ఆమోదం పొందలేదు. అయితే ఇప్పుడు తృణమూల్ కాంగ్రెస్‌లో చోటుచేసుకున్న పరిణామాలు, శివసేనలో జరిగిన మార్పులు, అలాగే శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గం నుంచి వస్తున్న సంకేతాలు ఎన్డీఏకు అనుకూలంగా మారుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా సుప్రియా సూలే చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై కొత్త చర్చకు దారితీశాయి. డీలిమిటేషన్ విషయంలో అన్ని రాష్ట్రాలకు సమాన న్యాయం జరిగేలా లోక్‌సభ సీట్లను 50 శాతం వరకు పెంచితే తమ పార్టీ సానుకూలంగా ఆలోచించే అవకాశముందని సుప్రియా సూలే వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరిం చుకుంది. గతంలో ఇదే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సీట్ల పెంపుపై చర్చించేందుకు సిద్ధమని పేర్కొనడం ఇప్పుడు మరోసారి ప్రస్తావనకు వస్తోంది. ఇటీవల ఎన్సీపి అధినేత శరద్ పవార్‌ను మహారాష్ట్ర డిప్యూటి సిఎం ఏక్‌నాథ్ షిండే కలుసుకుని చర్చించారు. బయటకు సాదాసీదా భేటీ అయినా రేపటి పార్లమెంట్ సమావేశాల్లో మద్దతకు సంబంధించిన వ్యవహారం సాగిందనే అంటున్నారు. ఇప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఎన్డీఏకు ఇప్పటికే ఉన్న బలానికి అదనంగా తిరుగుబాటు చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు, శివసేన నుంచి మారిన సభ్యులు, శరద్ పవార్ వర్గానికి చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే సంఖ్య గణనీయంగా పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడంలో డీఎంకే వైఖరి అత్యంత కీలకంగా మారింది. డీఎంకేకు చెందిన ఎంపీలు మద్దతు ఇస్తే ప్రభుత్వం లక్ష్యానికి మరింత చేరువ అవుతుందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. రాజ్యాంగ 131వ సవరణ బిల్లు ద్వారా 2011 జనాభా లెక్కల ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన, సీట్ల సంఖ్య పెంపు, అలాగే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలుకు సంబంధించిన అంశాలు వేగవంతం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అందుకే ఈ బిల్లుకు కేంద్రం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. అయితే, ప్రతిపక్ష పార్టీలు ఈ అంశంపై ఇంకా పూర్తి స్థాయిలో తమ వైఖరిని వెల్లడించలేదు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశాలపై గతంలో వ్యక్తమైన ఆందోళనలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అన్ని పార్టీలను ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తర్వాత డీలిమిటేషన్ బిల్లుపై ఎలాంటి చర్చ జరుగుతుంది..ఎన్డీఏ మూడింట రెండు వంతుల మెజారిటీని సమీకరించగలదా.. శరద్ పవార్ వర్గం, డీఎంకే వంటి పార్టీల తుది నిర్ణయం ఎలా ఉఒటుంది.. అనే అంశాలపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ

నెలకొంది. ఈ సమావేశాల్లో జరిగే పరిణామాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేసే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ఇండియా కూటమిలో ఉన్న డిఎంకె బయటకు వచ్చింది.దీంతో డిఎంకె కూడా కొంత మెత్తబడి ఎన్‌డిఎకు అనుకూలంగా మారనుందన్న సమాచారం. మరోవైపు తమిళనాడులో రాజకీయం మరింత వేడెక్కుతోంది. ఆ రాష్ట్రంలోని ఇండియా కూటమిలో విభేదాలు మరింత బయటపడుతున్నాయి. సీఎం జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం(టీవీకే)తో చేతులు కలిపేందుకు ద్రవిడ మున్నేట్ర కళగం(డీఎంకే) విముఖత చూపుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యర్థులుగా ఉన్న పార్టీలు.. జాతీయ స్థాయిలో మాత్రం కూటమిలో భాగస్వాములుగా కొనసాగవచ్చని విడుతలై చిరుతైగల్ కట్చి(వీసీకే) అధ్యక్షుడు తిరుమావళవన్ సూచించారు. దీనికి కాంగ్రెస్ మద్దతు తెలుపగా.. డీఎంకే మాత్రం ససేమిరా అంటోంది. ఈ సందర్భంగా డీఎంకే ఎంపీ గణపతి పి.రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొమ్మిదేళ్లుగా మాతో ఉన్న కాంగ్రెస్.. ఇప్పుడు టీవీకేకు మద్దతిస్తోంది. ఇది వెన్నుపోటుతో సమానం. మంత్రి పదవుల కోసమే కాంగ్రెస్ డీఎంకేను వదిలేసింది. ఇప్పుడు వీసీకేను మధ్యవర్తిగా వాడుకుంటూ మళ్లీ డీఎంకేను ఒప్పించే ప్రయత్నం చేస్తోందని వ్యాఖ్యానించారు. కేరళ, బెంగాల్ తరహా రాజకీయాలు తమిళనాడులో పనికిరావని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. ప్రస్తుతం.. తమిళనాడులో టీవీకే మూడో ప్రధాన రాజకీయ పార్టీగా అధికారంలోకి వచ్చిందని, దీంతో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. అంతేకాకుండా.. ప్రస్తుతం పార్లమెంట్‌లో ఒక్క ఎంపీ కూడా లేని టీవీకేను ఇండియా కూటమిలో భాగంగా పరిగణించాలా అనే అంశంపైనా చర్చించాల్సిన అవసరముందని రాజ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ తమను వదులుకోవడం ద్వారా అది ఇండియా కూటమికే నష్టం చేకూరుస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. మొత్తంగా ఇప్పుడు బిజెపి గేమ్‌ప్లాన్ బాగా వర్కవుట్ అయ్యేలా కనిపిస్తోంది.



# మత్తు పదార్థాల రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 16(నమస్తే ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అలంపూర్ లో "నాషా ముక్త్ భారత్ అభియాన్ -- వికసిత్ భారత్ కి పెహచాన్" అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి డి. సునంద మాట్లాడుతూ . మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి ఒక పెద్ద శాపమని, ముఖ్యంగా పిల్లలు , యువత భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వ్యసనం వల్ల కుటుంబాలు ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం, ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాలు , నేరాల కార్యాలయం (ఖచీూణజ) ప్రకటించిన "దీతీముగ్ స్త్రవ జుఎశ్రీవ -- చూశీజూ రాతీస్త్రుఱఅఱంవస జతీఱఎవ" అనే థీమ్‌తో దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్రతిజ్ఞలు, ఈ-ప్రతిజ్ఞ (జు-ూశ్రీవసస్త్రవ) లింక్ మరియు క్యూ ఆర్ (ు=) కోడ్ ప్రచారం, కళాశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించి, వాటికి దూరంగా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల వినియోగం లేదా వాడకం జరిగినట్లు తెలిస్తే 1908 అనే టోల్ ఫ్రీ నెంబర్ సమాచారం అందించాలని సూచించారు.అనంతరం విద్యార్థుల కు ప్రొజెక్టర్ ద్వారా వీడియోస్ చూపించడం జరిగింది, తర్వాత వ్యాసరచన పోటీలలో చిత్రలేఖనం పోటీలలో విజేతలు గా నిలిచిన విద్యార్థులు లకు బహుమతుల ప్రదానోత్సవం చేయడం జరిగింది ఆ తర్వాత విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉంటామని, మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో డీసీపీఓ నరసింహ, ఎస్సై రామకృష్ణ, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ కృష్ణ, ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి, సూపర్వైజర్ సారగిన్ అధ్యాపకులు రాజు, మౌనిక, పూర్ణిమ వెంకట్ రాజు ,విద్యార్థులు పాల్గొన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లి నూతన సీఐ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం నేత దర్శన్ గౌడ్

**రాజేంద్రనగర్ , జూలై ( 16 నమస్తే ఉదయం)**

మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ను ఎక్సైజ్ కాంట్రాక్టర్, గౌడ సంఘం నేత సిగా సుదర్శన్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కు పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలుపవచ్చునని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



జగన్నాథ రథయాత్ర లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# కాటేదాన్ టీఎన్‌జీఓస్ కాలనీలో ఘనంగా జగన్నాథ రథయాత్ర

### పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

**బుద్వేల్, జూలై 16 (నమస్తే ఉదయం) :**

కాటేదాన్ పరిధిలోని టీ ఎన్ జీ ఓ స్ కాలనీలో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవం కొనసాగింది. రథ యాత్ర లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. స్వామి వారి రథాన్ని లాగి యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. రథయాత్రకు ముందు ఉత్సవ మూర్తులకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. గోవింద నామస్మరణలు, భజనల మధ్య కాలనీ వాసులు మరియు భక్తులతో కలిసి రథయాత్రలో ఆయన ఉత్సాహంగా అడుగులు వేశారు. భక్తుల కోలాహలంతో టీఎన్ జీ ఓ స్ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. "సాక్షాత్తు ఆ పూరీ జగన్నాథ స్వామి వారి రథాన్ని లాగే అదృష్టం దక్కడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733